భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ హైదరాబాద్
भारतीय प्रौद्योगिकी संस्थान हैदराबाद
Indian Institute of Technology Hyderabad

**Media Release**

# India's Space Hero Group Captain Shubhanshu Shukla Inspires Students at IIT Hyderabad

## From Orbit to Opportunity: Group Captain Shubhanshu Shukla Inspires IIT Hyderabad Students to Build India's Space Future

**Highlights**

- **Axiom-4 Astronaut Group Captain Shubhanshu Shukla interacted with students under IIT Hyderabad's Extra Mural Lectures (EML) series**
- **Shared India's ambitious human spaceflight vision and urged students to contribute to the nation's journey towards the Bharatiya Antariksh Station and future Moon missions**
- **• Encouraged students to take responsibility for shaping India's future in space through innovation, research and emerging technologies**

---

**Hyderabad, July 13, 2026:** Students at the Indian Institute of Technology Hyderabad (IITH) had the unique opportunity to interact with **Group Captain Shubhanshu Shukla**, one of India's leading Astronauts and a member of the historic **Axiom-4 mission**, during a special session organised under the institute's **Extra Mural Lectures (EML)** initiative.

Addressing a packed auditorium of students, faculty and researchers, Group Captain Shubhanshu Shukla shared India's ambitious vision for human space exploration, including plans to establish the **Bharatiya Antariksh Station** and land an Indian astronaut on the Moon by 2040. Highlighting that these milestones would require a new generation of engineers, scientists and innovators, he encouraged students to embrace interdisciplinary learning, curiosity and perseverance while preparing themselves to contribute to India's rapidly evolving space ecosystem.

Emphasising that India's growing space ambitions demand specialised skills and a strong research ecosystem, Group Captain Shukla urged students to view themselves not merely as participants but as the future leaders of the nation's space programme. He highlighted the importance of continuous learning, innovation and developing expertise in emerging fields such as space engineering to help realise India's long-term space aspirations.

**Group Captain Shubhanshu Shukla said:** "India is entering one of the most exciting phases of its journey in space. Our ambitions of building the Bharatiya Antariksh Station and sending an Indian to the Moon will become reality only when today's students choose to build that future. Don't think of it as an opportunity to be part of India's space programme—think of it as your responsibility to make it happen. The sky was never the limit—not for me, not for you, and not for Bharat."

Welcoming the distinguished astronaut, **Prof. B S Murty, Director, IIT Hyderabad**, said: "We are privileged to host Group Captain Shubhanshu Shukla at IIT Hyderabad. His inspiring journey, from the cockpit of the Indian Air Force to representing India in human spaceflight, reflects courage, discipline, scientific excellence and the spirit of exploration. Such interactions enable our students to learn beyond classrooms and inspire them to dream bigger, innovate fearlessly, and contribute to India's technological and scientific advancement."

The session concluded with an engaging interaction during which students posed questions on India's future human spaceflight programme, astronaut selection, life in microgravity, emerging space technologies and career opportunities in the country's expanding space sector. Group Captain Shukla also shared breathtaking visuals of India captured from orbit, offering students a unique perspective of the nation from space and reinforcing the spirit of exploration that continues to inspire generations of Indians.

The event was organised under **Extra Mural Lectures (EML)**, IIT Hyderabad's flagship initiative that brings eminent personalities from diverse fields—including science, technology, public service, entrepreneurship, sports, arts and humanities—to share their life experiences and inspire students beyond conventional classroom education. Through these interactions, EML seeks to nurture leadership, ethics, perseverance and a broader perspective among future innovators.

The lecture witnessed enthusiastic participation from students, faculty members and researchers, reinforcing IIT Hyderabad's commitment to creating opportunities where young minds can interact with individuals whose journeys exemplify excellence, service and innovation.

**About IITH:**
IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and Start-ups in a short span of 17+ years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7$^{th}$ among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6$^{th}$ in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 588$^{th}$ in the QS World University Rankings 2027 and 270th in the QS Asian University Rankings 2026 (123rd globally in citations per faculty). IITH has recorded a major leap in the QS World University Rankings by Subject 2026, entering the global Top 400 in Engineering & Technology with a rank of 395, marking a sharp improvement from the 501–550 band in 2025. IITH secured 46 positions by 31 faculties in the Stanford /Elsevier Global Top 2% Scientists list 2025 across two categories. IITH has been striving for excellence with a motto of "Inventing & Innovating in Technology for Humanity (IITH)".

With 345+ full-time Faculty, 350+ non-teaching Staff and 5,660+ Students (PG+PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5730+ R&D Projects worth of Rs. 1824+ Cr (Rs. 245+ Cr funding in 2025-26), 13,740+ Publications, 2,76,400+ Citations, 163 h-index, 778 Patents (250 Patents in 2025, i.e., 0.75 patents per faculty in 2025, making it possibly the best Indian institute in terms of patents filed per faculty in a year), and about 300 Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

The thrust areas of research at IITH are: Next-Generation Telecommunications, Autonomous Navigation, Robotics & Intelligent systems, Semiconductors & Devices, Additive Manufacturing, Advanced Materials & Critical Minerals, Materials characterisation, Catalysis, Healthcare, Energy, Sustainability, Climate Change, Smart Mobility, EV technology, Quantum technologies, Computational Engineering, Design, AR/VR, Waste management, and Rural development.

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** *https://www.iith.ac.in/* **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

# భారత అంతరిక్ష వీరుడు గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు

కక్ష్య నుంచి అవకాశాల దాకా: భారత అంతరిక్ష భవిష్యత్తును నిర్మించేందుకు ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులకు గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా పిలుపు

ముఖ్యాంశాలు:

• ఆక్సియమ్-4 వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా, ఐఐటీ హైదరాబాద్ నిర్వహించిన ఎక్స్ట్రా మ్యూరల్ లెక్చర్స్ (EML) కార్యక్రమంలో విద్యార్థులతో ముచ్చటించారు.

• భారతీయ అంతరిక్ష కేంద్రం (భారతీయ అంతరిక్ష స్టేషన్) స్థాపన, భవిష్యత్ చంద్రయాన లక్ష్యాలపై భారతదేశం కలిగి ఉన్న మహత్తర దృష్టిని వివరించారు.

• పరిశోధన, ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతికతల ద్వారా భారత అంతరిక్ష భవిష్యత్తును నిర్మించాల్సిన బాధ్యత విద్యార్థులదేనని పిలుపునిచ్చారు.

హైదరాబాద్, జులై **13, 2026**: భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (ఐఐటీ హైదరాబాద్)లోని ఎక్స్ట్రా మ్యూరల్ లెక్చర్స్ (EML) కార్యక్రమం సందర్భంగా, భారతదేశ ప్రముఖ వ్యోమగామి మరియు చారిత్రాత్మక ఆక్సియమ్-4 మిషన్ సభ్యుడు గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో విద్యార్థులు ప్రత్యక్షంగా సంభాషించే అరుదైన అవకాశాన్ని పొందారు.

విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులతో నిండిన సభలో ఆయన మాట్లాడుతూ, భారతదేశం 2040 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, భారతీయ వ్యోమగామిని చంద్రుడిపైకి పంపడం వంటి లక్ష్యాలను వివరించారు. ఈ లక్ష్యాల సాధనకు కొత్త తరం ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు అవసరమని పేర్కొంటూ, విద్యార్థులు బహుశాఖా విద్య, పరిశోధనా దృక్పథం, జిజ్ఞాస, పట్టుదలను పెంపొందించుకోవాలని సూచించారు.

భారత అంతరిక్ష రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రత్యేక నైపుణ్యాలు, బలమైన పరిశోధనా వ్యవస్థ అవసరమని ఆయన తెలిపారు. విద్యార్థులు కేవలం పాల్గొనేవారిగా కాకుండా, భారత అంతరిక్ష కార్యక్రమానికి భవిష్యత్ నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అంతరిక్ష ఇంజినీరింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా మాట్లాడుతూ:

"భారతదేశం తన అంతరిక్ష ప్రయాణంలో అత్యంత ఉత్సాహభరితమైన దశలో ఉంది. భారతీయ అంతరిక్ష కేంద్రం నిర్మాణం, భారతీయుడిని చంద్రుడిపైకి పంపడం వంటి కలలు నేటి విద్యార్థులు ఆ భవిష్యత్తును నిర్మించాలని నిర్ణయించుకున్నప్పుడే సాకారం అవుతాయి. దీనిని కేవలం అవకాశంగా కాకుండా, మీ బాధ్యతగా భావించండి. ఆకాశమే హద్దు కాదు—నాకు కాదు, మీకు కాదు, భారతానికి కూడా కాదు."

ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ:

"గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను ఐఐటీ హైదరాబాద్‌లో ఆహ్వానించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. భారత వాయుసేన పైలట్‌గా ప్రారంభమైన ఆయన ప్రయాణం, భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన వ్యోమగామిగా ఎదగడం ధైర్యం, క్రమశిక్షణ, శాస్త్రీయ ప్రతిభ, అన్వేషణ స్ఫూర్తికి నిదర్శనం. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులను పెద్ద కలలు కనడానికి, కొత్త ఆవిష్కరణలు చేయడానికి, దేశాభివృద్ధికి తోడ్పడేందుకు ప్రేరేపిస్తాయి."

ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారత మానవ అంతరిక్ష కార్యక్రమం, వ్యోమగాముల ఎంపిక, సూక్ష్మ గురుత్వాకర్షణలో జీవనం, అభివృద్ధి చెందుతున్న అంతరిక్ష సాంకేతికతలు, అంతరిక్ష రంగంలోని ఉద్యోగ అవకాశాలపై ప్రశ్నలు అడిగారు. గ్రూప్ కెప్టెన్ శుక్లా అంతరిక్షం నుంచి చిత్రీకరించిన భారతదేశ దృశ్యాలను కూడా ప్రదర్శించి, విద్యార్థులకు విశేష అనుభూతిని కలిగించారు.

ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్ యొక్క ప్రముఖ ఎక్స్ట్రా మ్యూరల్ లెక్చర్స్ (EML) కార్యక్రమం కింద నిర్వహించారు. శాస్త్రం, సాంకేతికత, ప్రజాసేవ, వ్యాపారారంభాలు, క్రీడలు, కళలు, మానవీయ శాస్త్రాలు వంటి విభిన్న రంగాల ప్రముఖులను

విద్యార్థులతో కలిపి, తరగతి గదులకు అతీతమైన విజ్ఞానాన్ని అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఉత్సాహంగా పాల్గొని, దేశానికి సేవ, శాస్త్రీయ ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలపై విలువైన అవగాహన పొందారు. ఐఐటీ హైదరాబాద్ యువతను విశిష్ట వ్యక్తులతో అనుసంధానించి, భవిష్యత్ ఆవిష్కర్తలను తీర్చిదిద్దే తన కట్టుబాటును మరోసారి చాటుకుంది.